# ఆంధ్రప్రదేశ్ లో చేనేత రంగం ప్రాధాన్యత :  ప్రస్తుత సమస్యలు, సవాళ్లు

Speaker:  మోహన్ రావు మాచర్ల

మోహన్ రావు గారు 1988 నుండి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేస్తున్న చేనేత పరిశ్రమ వ్యతిక విధానాలను నిరసిస్తూ చేనేత కార్మికుల కోసం ఉద్యమాలు చేశారు.  అసంఘటిత రంగంలో మొదటగా ట్రేడ్ యూనియన్ ఏర్పాటు చేసి చేనేత కార్మికులకు  వైద్య సౌకర్యం కల్పించాలని " చేనేత కార్మిక సమాఖ్య" తరఫున డిమాండ్ చేశారు.  ప్లానింగ్ కమిషన్ నియమించిన కమిటీ లో సభ్యుని గా 1999,2000 లోనూ, డెవలప్మెట్ కమిషనర్ ఆఫ్ హండ్లూమ్స్, ఢిల్లీ వారు నియమించిన కమటీ లలో సభ్యునిగా ఉన్నారు.  2018 లో చీరాలలో అంతర్జాతీయ చేనేత సదస్సును 7 రోజుల పాటు నిర్వహించడంలో కీలక పాత్ర పోషించారు.

Discussant:  Dr శ్యామ సుందరి, దస్తకార్ ఆంధ్ర

Chair: Dr Usha Seethalakshmi, Independent Researcher and a Member of MAKAAM.

Date:  28 (Saturday) August 2021.

Weblink: meet.google.com/ipc-mwyg-pup



## Abstract

ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రములో చేనేత రంగానికి ప్రాధాన్యత తగ్గుతూ వస్తోంది. దీనికి అనేక కారణాలు ఉన్నాయి. రాష్ట్ర విభజనకు ముందు నుండి చేనేత పరిశ్రమపై అధారపడి జీవిస్తున్న కార్మికులు పని లేక, చేసిన పనికి గిట్టుబాటు ధరలు లేక, ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో కొంత మేరకు చేనేత కార్మికుల ఉద్యమం జరిగినా, నేడు ఎక్కడా కూడా ఉద్యమాలు సమస్య తీవ్రత ఉన్నంత స్థాయిలో జరగడం లేదు. ఇందుకు, రెండు రాష్ట్రాలలో ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని ప్రకటిస్తున్న పథకాల ప్రభావం తో పాటు కేంద్ర ప్రభుత్వం తీసుకున్న చేనేత వ్యతిరేక విధానాలు కూడా ఒక కారణంగా చెప్పవచ్చు.

పెరుగుతున్న నూలు రంగులు రసాయనాల ధరలు ఒక ప్రక్క, తగ్గుతున్న మజూరీ ఒక ప్రక్క చేనేత కార్మికులను సత మతం చేస్తున్నాయి. తట్టుకోలేని కార్మికులు ఆత్మ హత్య చేసుకొంటున్నారు. అరకొర పథకాల అమలు తో కాలయాపన చేస్తూ, చేనేత వృత్తి తో జీవనం లేదనే అభిప్రాయానికి కార్మిక వర్గం వచ్చే విధంగా, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవహరిస్తూ, వృత్తిని వదిలి వెళ్ళేటట్లు చేస్తున్నాయి. రాజకీయ లక్ష్యం లేకుండా చేనేత రంగంలో ఉన్న సవాళ్ళను పరిష్కరించ బడతాయనేది ఉత్త భ్రమ మాత్రమే అని భావిస్తూ- సమస్యలను- సవాళ్ళను చర్చించడానికి, ఇదే మీకు ఆహ్వానం.